VISALAANDHRA Phone 6375 ఉ ద యం Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 133] విజయవాడ 23—8—1967 బుధవారం [6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22.00	...	రు. 25.50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

అమెరికా ప్రభుత్వానికి హనోయ్ కేథలిక్ ల తీవ్ర నిరసన

హనోయ్, ఆగస్టు 22

హనోయ్ నగరమధ్యభాగంలో ఉన్న కేథలిక్ చర్చిపై నిన్న అమెరికన్ విమానాలు దాడులు జరిపినందుకు 1000 మంది కేథలిక్ లు ఈ రోజు జాన్సన్ ప్రభుత్వానికి నిరసన తెల్పారు.

తక్షణ ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాపిత ఆందోళనా ఉద్యమం

7 ప్రతిపక్షాల ప్రతినిధుల నిర్ణయం

సెప్టెంబరు 11 వ తేదీ కేంద్ర ఉద్యోగుల సమ్మె పట్ల సంఘీభావ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 22

ఆహారకొరత, ఆకాశాన్నంటుతున్న ధరలు, వేతన స్తంభన, అదనపు భూమిశిస్తు బిల్లు వగైరా తక్షణ సమస్యలపై ప్రభుత్వంపట్ల ప్రజలలో పెల్లుబుకుతున్న అసంతృప్తికి ఒక నిర్దిష్ట కార్యరూపమిచ్చి పెద్ద ఎత్తున ప్రజాందోళన ఉద్యమాన్ని నడపాలని రాష్ట్రంలోని ప్రతిపక్ష రాజకీయపార్టీల ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై నిర్ణయించారు.

ఈ సమావేశానికి కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీ, యస్. ఎస్. పి., పి. ఎస్. పి., జనసంఘ్, రిపబ్లికన్, కమ్యూనిస్టు యూనిటీ సెంటర్ల, మజ్లిస్ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

ఆందోళనా ఉద్యమ కార్యక్రమాన్ని రూపొందించటానికి ప్రజలెదుర్కొంటున్న క్లిష్ట సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టవలసిన ప్రత్యామ్నాయ మార్గాలను సూచించటానికి నేడు తిరిగి ఈ ప్రతినిధుల సమావేశం కాబోతున్నారు.

సెప్టెంబరు 11 న కేంద్ర ఉద్యోగులు తలపెట్టిన సమ్మెపట్ల సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ ఈ సమావేశం తీర్మానించింది.

కటుకథగాని వాస్తవం

బియ్యంకోసం మధిర వచ్చిన ఇందిర, కామరాజ్, మురార్జీ!

ఖమ్మం, ఆగస్టు 22

కాంగ్రెసు పాలనలో దొంగవ్యాపారుల నిర్వాకాన్ని మధిరలోని ఒక బియ్యపు వ్యాపారి రాసిన బిల్లులే ప్రత్యక్ష నిదర్శనంగా పేర్కొనవచ్చు.

పాపం! బియ్యం దొరకక నానాఅవస్థ పడిన భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, ఆర్థికమంత్రి మురార్జీ, కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, సినీ నటులు శివాజీగణేశ్, సావిత్రి గణేశన్, ఎస్. టి. రామారావు, నాగేశ్వరరావు, జమునలు, జమున అంజలి మున్నగు "హేమా హేమీలంతా" స్వయంగా మధిర వచ్చి, ఆ వ్యాపారివద్ద 20, 30 కిలోల బియ్యం కొనుక్కు పోయారు.

ఇది కట్టుకథ కాదు. వాస్తవం. ఆ వ్యాపారి వద్ద పోలీసులకు పట్టుబడిన బిల్లు పుస్తకంలో ఈ పేర్లన్నీ వున్నాయి.

పోలీసులకు పట్టుబడిన ఈ దొంగ వ్యాపారి ప్రస్తుతం జైలులో రిమాండ్ లో వున్నాడు.

బెంగాల్ కు అదనంగా ధాన్యాన్ని ఇచ్చేందుకు కేంద్రం ఒప్పుదల

బెంగాల్ మంత్రుల 'ధర్నా' ప్రతిపాదన విరమణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22

బెంగాల్ మంత్రుల డిమాండుకు అనుగుణంగా బెంగాల్ రాష్ట్రానికి అదనంగా ధాన్యాన్ని సరఫరా చేసేందుకు కేంద్ర నాయకులు అంగీకరించటంతో, రేపు ప్రధాని నివాసం ఎదుట ప్రారంభించవలసివున్న 'ధర్నా' కార్యక్రమాన్ని బెంగాల్ మంత్రులు విరమించుకున్నారు.

'ధర్నా' విరమణ నిర్ణయాన్ని పత్రికా విలేకరుల సమావేశంలో బెంగాల్ సమాచార శాఖ మంత్రి శ్రీ సోమనాథ్ లహరి ప్రకటించారు. ఈ పత్రికా గోష్ఠికి అధిక సంఖ్యలో పత్రికా విలేకరులు హాజరయ్యారు.

శ్రీ సోమనాథ్ లహరి ఇలా తెలియజేశారు:

"బెంగాల్ కు ఆగస్టు మాసంలో లక్ష 5 వేల టన్నుల గోధుమలు, పొన్నపింది, బార్లీ సరఫరా చేస్తామని, ఆ తర్వాత రెండు మాసాల్లో కూడా అనే లెక్కన ఆహార ధాన్యాన్ని సరఫరా చేయటానికి ప్రయత్నించేందుకు ప్రధాని, కేంద్ర ...

... దాము ఈ సమస్యపై ఎట్టి నలహా ఇవ్వజాలమని శ్రీ సోమనాథ్ లహరి చెప్పారు.

ఐక్య సంఘటన ప్రతినిధి హర్షం

కలకత్తా, ఆగస్టు 22

ఢిల్లీలో రేపు ప్రారంభం కావలసివున్న 'ధర్నా' విరమణపట్ల ఐక్య సంఘటన ప్రతినిధి నేడిక్కడ హర్షాన్ని ప్రకటించారు.

తాజా పరిణామాలను పరిశీలించి ఆగస్టు 24 న జరపవలసిన సార్వత్రిక సమ్మె, హర్తాళ్ ను గురించి నిర్ణయాలు చేసేందుకు రేపు ఉదయం ఐక్య సంఘటన సమన్వయ ...

ఈ ప్రకటనను బెంగాల్ సమాచారశాఖ మంత్రి కమ్యూనిస్టు నాయకులు శ్రీ సోమనాథ్ లహరి పత్రికావిలేకరులకు చదివి వినిపించారు. ఈ ప్రకటన విడుదల సందర్భంగా ఏర్పాటుచేయబడిన పత్రికా గోష్ఠికి కేంద్ర ఆహారమంత్రి శ్రీ జీవన్ రామ్ కూడా హాజరయ్యారు.

వర్షాల సర్వవసానం మీకు సంతృప్తిని కల్గించిందా? 'ధర్నా' కార్యక్రమాన్ని రద్దు చేసుకొనున్నారా? అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా శ్రీ సోమనాథ్ లహరి సమాధానమివ్వ నిరాకరించారు.

దిగివచ్చిన కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

1968 ఏప్రిల్ లోగా సమగ్ర జాతీయ విద్యా పథకం

శ్రీ త్రిగుణసేన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 22

అమెరికా దుర్దినం

అమెరికన్ సైనిక ప్రతినిధి వ్యాఖ్య

సైగాన్, ఆగస్టు 22

హనోయ్ పై ఘాతుకమైన విమాన దాడి

సైగాన్, ఆగస్టు 22

చైనా భూభాగంలో 6 అమెరికన్ విమానాల కూల్చివేత

హాంకాంగ్, ఆగస్టు 21

అమెరికాకు చైనా హెచ్చరిక

పతిష్టమైన పార్టీ నిర్మాణావశ్యకత

హైదరాబాదులో కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రస్థాయి కార్యకర్తల పాఠశాలను ప్రారంభిస్తూ శ్రీ చండ్ర ఉద్బోధ

హైదరాబాద్, ఆగస్టు 22

శివసేన 'హానికర ధోరణి'

కేంద్ర హోమ్ మంత్రి చావన్ నిశిత విమర్శ

బొంబాయి, ఆగస్టు 22

పూర్తి సంతృప్తితో స్వదేశానికి ముఖర్జీ పయనం

హైకమిషనర్ సేన్ తో హైదరాబాదు చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

(మిగతా 5 వ పేజీలో)

తాజా వార్త

రాంచీలో కర్ఫ్యూ

పాట్నా, ఆగస్టు 22

పెకింగ్ లోని బ్రిటిషు దౌత్య కేంద్రంపై రెడ్ గార్డుల దాడి

ప్రతీకారంగా లండన్ లోని చైనా దౌత్యప్రతినిధులపై బ్రిటన్ ఆంక్షలు

లండన్, ఆగస్టు 22

చైనాలో మావో 'ప్రైవేట్ సైన్యం'

పెకింగ్ లో 2500 మందితో ఏర్పాటు

టోకియో, ఆగస్టు 22

పెకింగ్ లోని విమానయాన ఆకాడమీ రెడ్ గార్డు సంస్థ నిర్వహణలో మావో సేటుంగ్ 2500 మందితో "ప్రయివేట్ సైన్యాన్ని" ఏర్పాటు చేసినట్లు జపాను పత్రిక "సాంకేయిషింబున్" పెకింగ్ విలేకరి తెలుపుతున్నారు.

అస్సాంలో టీ చర్మ సమ్మె

కొత్త స్కేళ్లకోసం 12 వేలమంది పోరాటం

గౌహతి, ఆగస్టు 22

బ్రిటిష్ దౌత్య కార్యాలయంలో మంటల ప్రజ్వలన

ప్రధానమంత్రి కరువు సహాయ నిధికి విరాళమివ్వండి

కరువు బాధితులకు సహాయం అందించే ఈ సత్కార్యంలో ప్రతి ఒక్కరూ తమ విరాళాన్ని పంపవలసిందిగా కోరుతున్నాము.

విరాళాలు పంపవలసిన చిరునామా:

ప్రధాన మంత్రి కరువు సహాయ నిధి, రాష్ట్రపతి భవన్, న్యూఢిల్లీ.

విశాలాంధ్ర

అప్పుల కొరకు ఆర్థికమంత్రి భిక్షాటనం

యాభై కోట్ల జనాభాగలిగిన భారతదేశంవంటి ఉపఖండం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా స్వయంశక్తిపై ఆధారపడాల్సి వుంటుంది దేశంలోని ఆర్థిక వనరులను సక్రమంగా వినియోగించుకోవడం వ్యవసాయ పారిశ్రామికోత్పత్తులను పెంచేందుకు కోట్లాది ప్రజల శక్తి స్తోమతులపై ఆధారపడటం తప్పనిసరవుతుంది

కీలకమైన ఈ సూత్రాలపై ఆధారపడి సర్వతోముఖమైన ఆర్థిక పునర్నిర్మాణానికి పారిశ్రామికాభివృద్ధికి పూనుకోవాలంటే బ్యాంకులను, ఎగుమతి-దిగుమతి వ్యాపారాన్ని, భారీపరిశ్రమలనుజాతీయం చేసితీరాలి. కాని ఇరవై యేళ్ళుగా ప్రభుత్వాధిపత్యం వహించుతున్న కాంగ్రెసు పెద్దలు అందుకు సంసిద్ధం కాలేదు విదేశీ-దేశీయ గుత్తవ్యాపారుల స్వార్థప్రయోజనాలను ముట్టుకునే దమ్ము వారికిలేదు ప్రధానంగా పెట్టుబడిదారీ దేశాలనుండి అప్పులు, సాంకేతిక సహాయం పొందడంద్వారా పారిశ్రామికాభివృద్ధిని సాధించాలని కలలు కన్నారు.

దీని ఫలితమేమంటే భారతదేశం ఇతర దేశాలనుంచి తెచ్చిన ఋణభారం గతమార్చినాటికిదాదాపు 4800కోట్ల రూపాయలకు పెరిగిందని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ లోక్‌సభలో అంగీకరించక తప్పలేదు వడ్డీక్రింద 141 కోట్లు, అసల్లో 167 కోట్లు మొత్తం 308 కోట్లకుపైగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇతరదేశాలకు చెల్లించాలసి వుంటుంది ఇంత ఋణభారం పెరిగినా వ్యవసాయరంగంలోగాని, పారిశ్రామిక రంగంలోగాని స్వయం సమృద్ధిని సాధించామా అంటే అదీలేదు ఐనప్పటికీ ప్రభుత్వాధినేతలు గత అనుభవాన్నుండి గుణపాఠం ఏ మాత్రం నేర్చుకొన్నట్లు కన్పించదు

ఈ వారంలో జపాన్‌యాత్ర వెడలిన ఆర్థికమంత్రి దేశాయ్ జపాన్ గుత్తవ్యాపారుల నుండి మరిన్ని అప్పులు సంపాదించేందుకు నానా అవస్థలుపడుతున్నారు విదేశీ ఋణాలను వడ్డీ అనుకూలాయిదాలతో సహా తిరిగి చెల్లించుతామని హామీ యిచ్చారు భారత ఆర్థికాభివృద్ధికి "ప్రతియేటా సగటున వందకోట్ల డాలర్లవంతున (750 కోట్ల రూపాయలు) పది సంవత్సరాలపాటు విదేశీ ఋణాలు కావాలని" అభ్యర్థించారు.

పై విధంగా విదేశీ ఋణం లభ్యమైతే ప్రతియేటా వుత్పత్తి రేటు 5 శాతం పెరుగుతుందనీ లేనిచో మరెన్ని సంవత్సరాలు ఇతరదేశాల సహాయంపై ఆధారపడాలసి వస్తుందో చెప్పలేమనీ మురార్జీ చెప్పుకున్నారు. అంటే యిప్పటికీ మన ఆర్థికాభివృద్ధి కొరకు కాంగ్రెసు అధినేతలు విదేశీ ఋణాలపై ఆధారపడుతున్నారేగాని, దేశీయ వనరులను సమీకరించడంపైఆధారపడుటలేదు పెట్టుబడిదారీ పంథాను అనుసరించి విదేశీ - దేశీయ గుత్తవ్యాపారుల మెప్పును పొందాలని చూస్తున్నారేగాని, స్వతంత్ర ఆర్థికాభివృద్ధికి కీలకమైన సంస్కరణలను తలపెట్టడం లేదు

ఒక మాటలో చెప్పాలంటే ఇరవై సంవత్సరాలుగా అనుసరించుతున్న దిగజారుడు పంథానే కొనసాగించుతున్నారు. కుపడి రథంవలే క్రుంగిపోతున్న భారత ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు, బ్యాంకులు, విదేశీ

వ్యాపారం నూనె వగైరా కీలక పరిశ్రమలనుతక్షణం జాతీయం చేసితీరాలి. అలాగే ధాన్యసేకరణను అమలుజరిపి, అధిక పంటలు పండించేందుకు రైతాంగానికి ఋణ సౌకర్యం కలిగించాలి ఆహారధాన్యాల వ్యాపారాన్ని ఎపుల సంపిణీ ప్రభుత్వమే చేపట్టాలి తద్వారా వ్యవసాయోత్పత్తిని పెంచి, ఆహార స్వయం సమృద్ధిని సాధించాలసి వుంటుంది

కేంద్రఆహారమంత్రి శ్రీజగ్జీవన్‌రామ్ 21 తేదీన ఢిల్లీ పత్రికా విలేకరుల సమావేశంలో ముచ్చటిస్తూ, ఈ సంవత్సరంచివరిమూడు మాసాల్లో 15 లక్షల టన్నులఆహారధాన్యాల దిగుమతికి అమెరికాతో చేసుకున్న ఒప్పందంపై ఇంతవరకు అధ్యక్షుడు జాన్సన్ సంతకంజరుగలేదని వాపోయారు. "నాలుగు వారాలుగా ఒప్పందం పత్రాలు అధ్యక్షునిబల్లపై వున్నాయ"న్నారు.

జాగుకు కారణం రాజకీయ ఒత్తిడా? అన్న విలేకరి ప్రశ్నకు సమాధానం జెబుతూ, "ఆహార సప్లయిలతో రాజకీయాలను అమెరికా ముడిపెడుతుందని" తాము భావించడంలేదని కూడ ఆహార మంత్రి చెప్పుకున్నారు

రూపాయి విలువతగ్గింపు దిగుమతి సుంకాల తగ్గింపు వగైరాకు తలవొంచిన తర్వాతనే లోగడ ఆహార ఒప్పందాలకు అమెరికా అధ్యక్షుని ఆమోదముద్ర లభించిందన్న విషయం జగద్విదితం మంత్రివర్యులు తామెరుగనట్లుగా కళ్ళుమూసుకున్నా వాస్తవం అంత స్థానమై పోదు.

జపానులో అప్పుల కొరకు భిక్షాటనం చేస్తున్న ఆర్థికమంత్రి కూడా మేకపోతు గాంభీర్యం నటిస్తూ తాము రాజకీయ ఒత్తిడిలకు తలవొంచబోమని బీరాలు పలికారు అలాగే కొత్త ఆహార ఒప్పందం విషయంలో అమెరికా రాజకీయ వత్తిడి వుండబోదని ఆహారమంత్రి గొప్పలు చెబుతున్నారు.

బిచ్చగాళ్ళకు భీష్మించే తహతు వుండదన్న చందంగా, కాంగ్రెసు మంత్రి వర్యులు విదేశీ ఋణాలపై ఆధారపడి ప్రణాళికలను రూపొందించేటంతకాలం రాజకీయ ఆర్థిక ఒత్తిడుల ప్రమాదం వుండితీరుతుంది దేశీయ వనరులనుపూర్తిగా సమీకరించినపుడే ఆర్థిక స్వయం సమృద్ధికి మార్గం సుగమం అవుతుంది

13 మంది మిజో విద్రోహుల అగ్ర నాయకుల నిర్బంధం

భారత రక్షణ దళాలచే

షిల్లాంగ్, ఆగస్టు 21

అస్సాం మిజో కొండజిల్లాలో మిజ్‌జంగ్‌వద్ద క్రిందటి శనివారం భారత రక్షణదళాలు హఠాత్ దాడి జరిపి 13 మందిమిజో తిరుగుబాటుదార్లను నిర్బంధించారని ఒక అధికార ప్రకటన ద్వారా తెలుస్తోంది.

పట్టుబడ్డవారిలో మిజో జాతీయ ఫ్రంటు అగ్రనాయకులు చాలామంది ఉన్నారని ప్రకటనలో పేర్కొంది.

విద్రోహులు తప్పించుకోవటానికి కాల్పులు జరిపి 7 గురు సైనికులను గాయపర్చారు. గాయపడ్డవారికి సైనిక వైద్యులు చికిత్స చేస్తున్నారు. ఈ దాడి సందర్భంగా కొన్ని ఆయుధాలు కొన్ని పత్రాలు రక్షణ దళాలు స్వాధీనం చేసుకున్నాయి.

[illegible]

ప్రాథమికోపాధ్యాయ ఉద్యమంలో నాయకుల ముఠా ప్రయోజనాలు

పశ్చిమ గోదావరి జిల్లా సంఘ సహాయ కార్యదర్శిపై శ్రీ సింగరాజు రామకృష్ణయ్య దాడి

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

[illegible]

...పత్రికా ప్రకటన చేయడం సంఘ విచ్ఛిన్న కరచర్యగా చిత్రించటం వారియొక్క నూతన బలహీనతకు నిదర్శనమని భావించుచున్నారు. పైగా అది ప్రధాన భాగంగా తీసికొని ఉపన్యసించడంలో. (1) తన అనుయాయులు చేసిన సంఘ విచ్ఛిన్నకర చర్యలు తెలిపింది. మూడో రోజున రాష్ట్రకార్యదర్శిగారు నియమ నిబంధనలను కూర్చి మాట్లాడుతూ 12 మంది కౌన్సిలర్ల ఎన్నిక రద్దు చేసినప్పుడు హర్షధ్వానాలు చేసిరారు. కౌన్సిలర్లు చాలా దూరంనుండి వచ్చారు. నిబంధనావళిలో ఉన్నది యథార్థమైన ఎన్ని... [illegible]

విదేశాంగశాఖ [illegible]

[illegible]

బ్లాక్‌మార్కెట్ దారులపై [illegible]

[illegible]

...బ్లాక్‌మార్కెట్‌దారుల వ్యాపారంలో క్షేత్ర పరిస్థితిని సృష్టించారని ఈ సభ పేర్కొన్నది. అగ్నికి ఆజ్యం పోసినట్లుగా వ్యాపారం చేసిన వ్యాపారస్థులు సప్లయి చేయడంతో కేంద్రం పరిస్థితిని మరింత అధ్వాన్నం చేస్తున్నదని విమర్శించింది.

వెల్లూరు [illegible] ఆగ్నేయాసియా దేశాల సమిష్టి కృషి

[illegible]

...చైనా ప్రభావానికి, అమెరికా జోక్యానికి వ్యతిరేకంగా ఆసియా దేశాలు సమిష్టిగా కృషి చెయ్యకపోతే, భారతదేశం దర్శిత ఇచ్చిన పిలుపును, ప్రజాస్వామ్యానికి, మానవ స్వాతంత్ర్యానికి ద్రోహంచేసినట్టవుతుందని తెలియజేశారు.

వేటపాలెం సమితిలో 57 మంది టీచర్ల తొలగింపు

వారిని వెంటనే ఉద్యోగాలలోకి తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘం డిమాండ్

చీరాల, ఆగస్టు 20

గుంటూరుజిల్లా వేటపాలెం సమితిలో తీసివేసిన 57 మంది ఉపాధ్యాయులకు ప్రభుత్వం తిరిగి ఉద్యోగవసతి కల్పించాలని ఇటీవల ఇక్కడ జరిగిన సమితి ఏరియా ప్రాథమికోపాధ్యాయ కౌన్సిల్ సమావేశం డిమాండ్ చేసింది

[illegible]

అధ్యక్షులు: శ్రీ బి. హెచ్. సీతారామరెడ్డి. ఉపాధ్యక్షులు: శ్రీ జి. వి. రంగారావు, కార్యదర్శి: శ్రీ వేజెండ్ల జీవన్ సహాయ కార్యదర్శి శ్రీ జి. జాన్‌పాల్.

(1) శ్రీ సి. హెచ్. నాగేంద్రరెడ్డి. (2) ఆర్. వరదరాజయ్య. (3) శ్రీ పి. వెంకటేశ్వర్లు. (4) శ్రీ వి. భూషణం. (5) శ్రీ ఆర్. అంకరాజు. (6) శ్రీ వి. [illegible]

...58 సంవత్సరాలు వయసు నిండిన వారికి [illegible] 60 సంవత్సరాలవరకు ఎక్స్‌టెన్షన్ ఇంక్రిమెంటు చేయాలి. ఎక్స్‌టెన్షన్ నుంచి కాక ఉద్యోగంనుండి తొలగించబడినవారికి పెన్షను ఇవ్వాలి.

మొదలి [illegible] కమిషన్ రిపోర్టును పెరిగిన ధరలను పరిశీలించి ప్రభుత్వం పునరాలోచించాలి.

డిగ్రీ కోర్సులో విద్యార్థులపై అదనపుభారం

విద్యార్థి ఫెడరేషన్ విమర్శ

ఏలూరు, ఆగస్టు 19

ఈ సంవత్సరం డిగ్రీ కోర్సులో మార్చిన రెగ్యులేషన్లు విద్యార్థులపై భారాన్ని మోపినాయి. ఎక్కువ మంది విద్యార్థుల్ని తప్పించేందుకు తోడ్పడేవిగాను వున్నాయని, దీనిపై తక్షణచర్యతీసుకోవాలని ఈ నెల19వ తేదీనఏలూరులో సమావేశమైన ఆంధ్రా యూనివర్శిటీ ప్రాంతీయవిద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సభ్యుల సమావేశం విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

[illegible]

ప్రభుత్వ ఉత్తర్వు ద్వారానే రాజభరణాల రద్దు సాధ్యం

న్యాయశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 21

రాజ్యాంగాన్ని సవరించకుండానే కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారానే మాజీ సంస్థానాధీశుల కిచ్చే రాజభరణాలను రద్దుచేయవచ్చునని కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

రాజభరణాలను రద్దుచేస్తే రాజ్యాంగ చట్టం క్రింద కోర్టులకు వెళ్ళే అవకాశం మాజీ సంస్థానాధిపతులకు లేదని ఆయన అన్నారు.

కావాలనుకుంటే రాజ్యాంగాన్ని సవరించకుండానే భరణాలను ప్రభుత్వం రద్దు చేయటానికి వీలున్నదని చెప్పారు.

సివిల్, క్రిమినల్ కేసుల విషయంలో మాజీ సంస్థానాధిపతులకు వున్న ప్రత్యేక సౌకర్యాలను కూడా సవరించ వచ్చునని అన్నారు.

రాజభరణాల రద్దు విషయమై ప్రభుత్వం ఎంత కాలంలో తుది నిర్ణయం చేస్తుందని అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబుచెప్తూ "నేను చెప్పేది కేవలం చట్టం గురించి మాత్రమే" రాజభరణాల రద్దు విషయమై ఏదన్నా తీసుకున్నా ఆ పని చేయవలసింది హోంశాఖ అని అన్నారు.

ఉత్తర్వులు యిచ్చే విషయంలో న్యాయశాఖ దానంతట అదేమీ చేయలేదని అన్నారు. అది న్యాయశాఖకు ఎదురైన ప్రత్యేక చిక్కుల్లో ఒకటని అన్నారు.

ఒరిస్సా చెందిన ముఖ్యమంత్రి సలహాపై రాష్ట్రగవర్నర్ శాసనసభను రద్దు చేయవచ్చా లేదా? అన్న విషయమై ఒక అవగాహన్ని నెలకొల్పుకోవలసివుందని చెప్పారు.

రాజస్థాన్‌లోని అణు విద్యుత్ కేంద్రంలో జాప్యం

జైపూర్, ఆగస్టు 21

రాజస్థాన్ అణువిద్యుత్ కేంద్రం ఉత్పత్తి అనుకున్న ప్రకారం ప్రారంభించకపోవచ్చునని అధికారికంగా తెలుస్తోంది.

1969 సంవత్సరం జూలై నాటికి 200 మెగావాట్ల మొదటి యూనిట్ ఉత్పత్తి ప్రారంభించవలసివుంది.

ఇప్పుడు అధికార్లు చెబుతున్న దానినిబట్టి 1961 సంవత్సరాంతానికిగాని ఉత్పత్తి ప్రారంభంకాదు. ఈ కేంద్రంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదమే ఈ ఆలస్యానికి కారణమంటున్నారు.

రెండవ యూనిట్ ఏర్పాటుకు ఇప్పుడే సన్నాహాలు మొదలయినాయి.

విద్యా విధానంపై సమగ్ర తీర్మానం

[illegible]

ఉత్పత్తుల సంఖ్య 40% తగ్గే అవకాశం

[illegible]

వ్యాఖ్యలు-విమర్శలు

"విద్యారంగంలో విప్లవం" అరచేతిలో స్వర్గం!

భారతదేశం చిరకాలంగా కోరుతున్న సాంస్కృతిక ఆర్థిక సాంఘిక రంగాలలో బహుముఖమైన విప్లవాన్ని సాధించడానికి మొదటిమెట్టుగా విద్యారంగంలో తక్షణమే గొప్పవిప్లవాన్ని సాధించాలని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ జొండాయి స్నాతకోత్సవ సందర్భంలో అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి ఇరవై సంవత్సరాలైనా ఇంతవరకు విద్యారంగంలో రావలసిన అత్యవసరమైన విప్లవానికి శ్రీకారంచుట్టడమే జరగలేదని విద్యారంగంలో సరియైన నాయకత్వం లోపించడమే దీనికి కారణమని రాష్ట్రపతి అన్నారు.

విద్యారంగంలో పెద్ద విప్లవం రావాలన్న విషయంలో, ఈ 20 యేళ్ళ స్వాతంత్ర్యంలో ఇట్టి విప్లవానికి శ్రీకారంకూడా చుట్టలేదన్న విషయంలో ఎవరికీ ఎట్టి సందేహం లేదు కాని ఈ విప్లవం ఇంతవరకు రాకపోవటానికి... [illegible]

...రావలసిన విప్లవాత్మకమైన సంస్కరణలకు కాంగ్రెసు పూర్తిగా ద్రోహం చేసింది.

[illegible]

లేదు, పారిశ్రామిక, సాంకేతిక విప్లవాలపై ప్రధానంగా మొగ్గరాలేదు. అప్పుడే విద్యావిధానంలో ఎది శాతంకోత, యూనివర్శిటీ గ్రాంట్లకోత, కొఠారి కమిషన్ సిఫారసులు అమలు జరపడానికి తిరస్కారం ప్రారంభమైనాయి. ఇదీ ఆర్థిక రంగంలో వచ్చిన [illegible]

గుంటూరు జిల్లాలోని ఒక గ్రామంలో [illegible]

[illegible]

భారత్ హెవీ ప్లేట్స్, వెసల్స్ ఫ్యాక్టరీలో మితిమీరిన దుర్వ్యయం

తక్షణం అరికట్టాలని రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యం. వి. భద్రం డిమాండ్

60 నుండి 70 శాతం వరకూ స్థానికులకే ఉద్యోగ వసతి కల్పించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 21

విశాఖలోని భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసల్స్ ఫ్యాక్టరీ నిర్మాణం ఇంకా పూర్తిగా రూపు రేఖలు దిద్దుకోకపోయినా "ఒక దుష్ట త్రయం" ఆ ఫ్యాక్టరీ నిధులను స్వాహా చేస్తున్న తీరును కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యం. వి. భద్రం ఇటీవల రాజ్యసభలో నిశితంగా విమర్శించారు.

ఈ ఫ్యాక్టరీకి సంబంధించి ఈ అక్రమ వ్యవహారాను వెంటనే అరికట్టాలని, కనీసం 60 70 శాతం ఉద్యోగాలకు, స్థానికులనే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

రాజ్యసభలో ఆంధ్ర కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యం. వి. భద్రం యీనెల 2వ తేదీన చేసిన ప్రసంగం పూర్తిపాఠం యీ దిగువ యిస్తున్నాం.

"ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో దేశంలో వున్న పరిస్థితిని సాధారణ మాంద్యం అని వర్ణించలేమని అన్నారు. కాని "ఎకనామిక్ క్రైసిస్" స్థితి యేమంటోందో వినండి.

"పారిశ్రామికరంగంలో విస్తృత మాంద్యం పురకలు వేస్తోందని, విస్తరించే స్వభావం గలదని కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తోంది. అయినప్పటికీ గాభరాపడాల్సినంత పరిస్థితి కాదని, ఇది తాత్కాలిక దశ అని ఎదురుదెబ్బ మేదానుండి కోలుకోవడం సులువుగానే వుంటుందని భావిస్తోంది.

ఇంకా యిలా వుంది:

"ఇటీవలి వరకు, యీ సమస్య యేదో కొన్ని రంగాలకు లేక ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన స్వభావం గలదని కేంద్రం [illegible]

... యిది తదితర విభాగాలను యీ వేగక్షీణత ప్రతిబింబిస్తోంది."

ఇది కోరదగినది మనం ప్రధానంగానూ, ముఖ్యంగానూ ఎక్కువ విదేశాల మార్కెట్లతో ముడిపెట్టుకున్నాం. కాబట్టి బ్రిటన్, అమెరికా, ఇతర దేశాలలో వస్తున్న మాంద్యం వస్త్రాల ప్రభావం మన ఆర్థిక పరిస్థితి పైనకూడా పడుతోంది. మౌలికమయిన విషయమేమంటే, అత్యంత అనేక కలాపాలుగా వున్న పెంచిన పెట్టుబడికి విధానం సమస్యని పరిష్కారం చేయలేదు. ఇటీవలి కాలంలోనే ఇంగ్లండ్‌లో జీతాల స్తంభన విధానాన్ని చేపట్టారు. ఫలితంగా ఒక్క ఇంగ్లండ్‌లోనే 5 లక్షలమంది ప్రజలు నిరుద్యోగులయ్యారు. 200 యేళ్ళకుపైగా అయిన ఆ ప్యాకేజీ కూడా పెట్టుబడికి విధానం ఆదేశ ప్రజలకి స్థిరమైన జీవితం కల్పించలేకపోయింది.

మనకి తేడాకూడా కన్పిస్తుంది.

[illegible]

పోషలిస్టుదేశాల పారిశ్రామికోత్పత్తి పెరుగుదల

[illegible]

వేతన స్తంభన

[illegible]

పశ్చిమదేశాలో పారిశ్రామికోత్పత్తి మాంద్యం

[illegible]

...పెట్టుగోరారు.

భారత హెవీప్లేట్స్, వెసల్స్ ఫ్యాక్టరీ దుర్వ్యయం

[illegible]

'తిరుపతి దేవస్థానమే ఒక పెద్ద బ్లాక్ మార్కెట్'

ఆగస్టు 12 త్రొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులు: ఒక ప్రత్యక్షానుభవం

12-8-67 వ తేదీన తిరుపతిలో జరిగిన త్రొక్కిసలాటలో 20 మంది చనిపోయిన దుర్ఘటనపై తన సాక్ష్యాన్ని విచారణాధికారికి పంపుతూ రాజమండ్రి నుంచి శ్రీ తటికొండ సూర్యనారాయణ 30వ తేదీన ప్రత్యక్షకథనం. ఆ కథనం యిది:

12-8-67 వ తేదీన తిరుమల దేవస్థానములో వెంకటరమణ ఆలయములో క్యూ. నిక. యెరుగని దుర్భరమైన సంఘటన జరిగి దమారము 20 మంది ప్రాణములు బలి అయిపోయినవి. దీనికి అనేక మంది అనేకవిధముల చెప్పుకొనుచున్నారు. ఆ రోజున నేను కుటుంబంతో అక్కడనే ఉన్నాను. ఉదయము గం॥ 8-30 ని॥లకు క్యూలో నిలబడి రు. 13/- లు యిచ్చి టిక్కెట్టు కొన్నాను. మా వెనుక యింకా చాలామంది కొనుచున్నారు. ఆ క్యూలో వార్ని దాటుటకొన్ని దేవస్థాన సిబ్బంది రు. 2/- లు అదనంగా పుచ్చుకొని ముందుగా వచ్చి టిక్కెట్లు తీసి వారికి యిచ్చుచున్నారు. ఇక్కడ టిక్కెట్లు కొన్నాక దర్శనము నిమిత్తం క్యూలో నిలబడ్డాము. క్యూలో కంద్రోలుచేసే దాత. గూడా కనబడలేదు. నాకు దర్శనము 1½ గంటలకు అయినది. ఈ మూడు గంటల కాలంలోను దేవస్థానంతాలూకా ఒక్క అసామి ...

రు. 1400 స్కేలులో పోర్టునోలను మూసరిని సెలెక్టు చేశారు. వీరి పని కూడా తర్వాతనే ప్రారంభమవుతుంది. రు. 1200 రు. 1600 స్కేలు మీద మూసరించు బెండ్సుని కూడా సెలక్టుచేశారు ఫ్యాక్టరీ పూర్తి ప్రారంభించిన తర్వాతనే పీరికపని వుంటుంది. ఇప్పటికే

(మిగతా 4 వ పేజీలో)

... యుండి తన శేషుని నింపుకొని పోయాము తరువాత ధర్మదర్శనములో కూడా ఇలా యిప్పుడుచ్చు మని మధ్యలో అనేకులు త్రోయుటచే నాకు దర్శనము చేయుట కష్టమనిపించి టిక్కెట్టు కొనుక్కొని దర్శనము చేశాము. అలాగైనా బాధలు తప్పలేదు

12-8-67 న నింపుప్రాణములు బలి అయినందుకు దేవస్థానపు సిబ్బంది పూర్తి బాధ్యత వహించవలసి వున్నదని నేను మంటాందముగా చెప్తాను. ధర్మ దర్శనం క్యూలోను టిక్కెట్టుకొని దర్శనము చేయునప్పుడు దేవస్థానం సిబ్బంది ఎవరో ఒకరువచ్చి ...

> 'దేవుని పేరను జరిగే మోసం
>
> దేవుని పేరను జరిగే ఘోరం
>
> దేవుడే నిజముగ తెలుసుకొన్నచో
>
> సిగ్గు చెందదా, చింతనొందదా!'
>
> — హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ

ప్రసాదము మినహా మొత్తం 2.00 అయినచో స్థానిక 2.50 నైనా. అనగా మొత్తం తలసరి టిక్కెట్టు 23/- లు పైగా అయితే కష్టముపుచ్చుకొనేవారు టిక్కెట్టు 1కి 1.00 యా చేసినారు. పడేస్తు ధంటేసరకు స్థాను మార్కెట్టు, తలమొక్కు స్థాన మార్కెట్టు కాదేది స్థాను మార్కెట్టు. క్యూస్థాను మార్కెట్టు, ప్రసాదంస్థాను మార్కెట్టు, తిరుపతి దేవస్థానమే బ్లాకు మార్కెట్టుగా అగుపించుచున్నది. నేను 3 సంవత్సరముల క్రితము రెండు పర్యాయములు తిరుపతి వచ్చినాను. యింతదారుణమైన అన్యాయము జరుగలేదు.

జేబుల నింపుకొని ప్రజలను మధ్యకు త్రోసి బయటకు పోవుచున్నారు. క్యూను కంట్రోలుచేసి ఒకరితర్వాత ఒకరిని పంపకపోవుటచే ఇటువంటి పైపరీత్యము జరిగినది. ఇక స్నానము కోనేరులో మల మూత్ర విసర్జనము మైల బట్టలు వదలివేయుచున్నారు. దీనిని అరికట్టువారు ఎవరూ లేరు. యికముందు నైనా సమర్థులైన సిబ్బంది వేసి ఇటువంటి హృదయవిదారకమైన సంఘటనలు జరుగకుండా ప్రభుత్వము జాగ్రత్త వహించవలెనని కోరుచున్నాను."

వేతన స్తంభనను ప్రతిఘటించండి

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి మహాసభలో కార్మికలోకానికి నాయకుల ఉద్బోధ

త్రోవగుంట, ఆగస్టు 20

వేతన స్తంభనను కార్మికలోకం సమైక్యంగా, దృఢనిశ్చయంతో ప్రతిఘటించ వలసినదిగా ఇక్కడ ఈ నెల 14వ తేదీ జరిగిన బహిరంగ సభలో ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ పోక్యభల్లి సత్యనారాయణ శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ఉద్బోధించారు

ప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. వర్కర్స్ యూనియన్ 10వ మహాసభలు ఈ నెల 13, 14 తేదీలలో ఇక్కడ జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు శ్రీ పోక్యభల్లి అధ్యక్షత వహించారు

శ్రీ పోక్యభల్లి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "ఈ మహాసభకు ప్రత్యేకత వున్నది. కంపెనీతో మనం పోరాడుతున్న ...

... బెంగాలు ప్రభుత్వము కూలదో యటకు ప్రయత్నము చేయుచున్నది. ఆ ప్రయత్నమును సాగనిందా, భారతీయు లందరూ కనిపెట్టవలయునని కోరుచున్నాం.

మార్క్సిస్టుల విచ్ఛిన్నచర్య

మన యీ మహాసభలో, మీ పోరాట కార్యక్రమమును తీసుకున్నాము. ...

[illegible]

నెలకు నిలిచిపోయిన తనాబే 6 నెలల జీతబకాయి

[illegible]

క్షీణిస్తున్న సుకర్నో ఆరోగ్యం

జకార్తా, ఆగస్టు 20

మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతున్న ఇండొనేషియా మాజీ అధ్యక్షుడు సుకర్నో ఆరోగ్యం క్షీణించుచున్నదని ఆయనకు వైద్యం చేస్తున్న డాక్టర్ ప్రకటించారు

"ఒంటరితనంవల్ల సుకర్నో ఒకరకంగా కుమిలిపోతున్నారు. తరచు ఆగ్రహావేశంపుతున్నారు." అని డాక్టర్ ప్రకటించారు.

సుకర్నోకు వైద్యం చేసేందుకు ఇద్దరు వైద్య నిపుణులను నియమించేందుకు ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదని, ఇండొనేషియా ఆరోగ్యమంత్రి ప్రకటించారు

అనుమతి లేకుండా జకార్తాలో ప్రవేశించ రాదనీ సుకర్నోపై ఆంక్షలు పెట్టిన స్థానిక ప్రభుత్వం వాటిని సడలించింది. ప్రస్తుతం జకార్తా శివార్లలోని తన మూడవభార్య అయిన రత్నా (జపాన్‌వనిత) యింటిలో సుకర్నో వుండటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది

దక్షిణ వియత్నాం ఎన్నికల తతంగం

వాషింగ్టన్, ఆగస్టు 20

దక్షిణ వియత్నాంలో సెప్టెంబరు 3వ తేదీన జరగనున్న ఎన్నికలు కేవలం తతంగంగా తయారవుతున్నవన్న విమర్శను అమెరికా విదేశాంగ శాఖ అధికారి విలియమ్ బండీ సమాధాన మిస్తూ, ఎన్నికలనేవి జరిగినవన్న భావం దక్షిణ వియత్నాం ప్రజలకు కల్గించేటే చాలునన్న విచిత్ర వాదన చేశారు.

దక్షిణ వియత్నాం ఎన్నికలను అవాస్తవికమైన ప్రమాణాలను విధించటం తప్పని ఆయన ఒక టెలివిజన్ గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు

కేవలం తతంగంగా తయారైన ఈ ఎన్నికలను నాలుగు వారాలపాటు వాయిదా వేస్తే మంచిదని న్యూయార్క్ సెనేటర్ జాకోబ్ జావిట్స్ ఆ గోష్ఠిలో చేసిన సూచనకు సమాధానమిస్తూ విలియం బండీ పైవిధంగా పేర్కొన్నారు.

భారతీయ పీచు సరుకుల ఎగుమతి తగ్గుదల: 1966 సంవత్సరంలో పరిస్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 20

గత సంవత్సర కాలంలో భారతీయ కొబ్బరి నార, తత్సంబంధమైన తయారీ వస్తువుల ఎగుమతి బాగా పడిపోయింది.

ఈ విషయాన్ని పీచు పరిశ్రమ బోర్డు తన 1966-67 వార్షిక నివేదికలో తెలియజేసింది

లోగడ మన పీచు సరుకులకు ఇటలీలో బాగా గిరాకీ వుండేది. ఇప్పుడక్కడ మార్కెట్‌లో మనకు నిరాశాజనకంగా ... పెరుగుతోంది.

లోగడ మన దేశంనుండి ఎక్కువగా యీ సరుకును దిగుమతి చేసుకుంటూ వచ్చిన నెదర్లాండ్స్, బ్రిటన్, ... తగ్గించు ...

[illegible]

నాగాలాండులో పోరాట విరమణ పొడిగింపు

కోహిమా, ఆగస్టు 20

నాగాలాండ్‌లో పోరాట విరమణ కాలం తిరిగి 2, 3 మాసాలపాటు కొనసాగగలదని భావింపబడుతోంది. ప్రస్తుతం వున్న గడువు ఆగస్టు 31తో ముగుస్తుంది.

ఈనెలాఖరులో ఈ విషయమై లాంఛన ప్రాయంగా ప్రకటన వెలువడ గలదని నిన్న ఇక్కడ విశ్వసనీయ వర్గాలు చెప్పాయి ...

[illegible]

ఖమ్మంలో గీత కార్మిక ప్రదర్శన

ఖమ్మం, ఆగస్టు 20

ఖమ్మం పట్టణంలో ఈ నెల 12వ తేదీన పెద్దఎత్తున గీత కార్మికుల ప్రదర్శన ఏర్పాటు చేయబడినది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి గీత కార్మికులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శన ఖమ్మంలోని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యాలయమునుండి బయలుదేరి సైనను కొట్టుమంది నదీ కలెక్టరు నివాసము నకు చేరి జిల్లా కలెక్టరు పట్టణంలో లేనందున నదీకలెక్టరుకు గీత కార్మికుల సమస్యలపై జిల్లా సంఘ తరపున వ్రాసిన మెమొరాండమును ఆంధ్రప్రదేశ్ గీత పనివారల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ధర్మభిక్షం, జిల్లా గీత పనివారల సంఘ అధ్యక్షులు శ్రీ సంపెట రామారావు సమర్పించినారు. జిల్లా కలెక్టరుగారికే మెమొరాండమును అప్పజెప్పెదనని సదీకలెక్టరు వాగ్దానం చేసినారు.

మెమొరాండంలోని ముఖ్య విషయాలు:

ఆంధ్ర తెలంగాణలో కల్లుగీత వృత్తి గీత కార్మికుల వంశపారం పర్యవృత్తి అని, సమాజంలోని ఇతర వృత్తుల మాదిరిగా వాటిలో వకటిని. ఈ వృత్తిపై అసంఖ్యాక గీత కార్మికులు జీవించుచున్నారని. దురదృష్టవశాత్తు ఈ వృత్తిని గీత కార్మికుల వృత్తిగానిజాం ప్రభుత్వం గుర్తించక 60 సంవత్సరములనాడు హైదరాబాదు అబ్కారీ చట్టమును ప్యాసుచేసి వేలం పాట పద్ధతిని ప్రవేశపెట్టి, గీత కార్మికులతో సంబంధం లేకుండా ఎక్కువ పాటదారు ఎవరైనా దుకాణములను కొటిసే యుతు, గీత కార్మికుల వృత్తిని, హక్కులను పోగొట్టి గీత కార్మికుల కంట్రాక్టు దయాదాక్షిణ్యములకు వదలి పెట్టినని.

కాంగ్రెసు ప్రభుత్వ హయాం వచ్చిన తరువాత చట్టములో గీత కార్మికులకు అనుకూలముగా ఎటువంటి మార్పులు జరుగనందున గీత కార్మికులు మునుపటికంటె అన్యాయమైన ఫలితముగా వేలంపాట పద్ధతిని పూర్తిగా రద్దు చేయక ప్రతి సంవత్సరం చాల కొద్దికొద్దిగా మాత్రమే దుకాణములను సొసైటీలకు యివ్వటం జరుగుతుంది.

దుకాణములను గీత కార్మికుల సొసైటీలకు యిచ్చుట కార్మికుల ఆర్థికప్రయోజనములను అభివృద్ధి చేయుట కేనని ప్రభుత్వం ఎన్నో సందర్భములలో ప్రకటించినప్పటికి ఆవిధానం అమలు జరుపుటలేదు అందువల్ల ఈ దిగువవిధముగా డిమాండ్ చేస్తున్నాము

1. హైదరాబాదు అబ్కారీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానములో గీత కార్మికుల ప్రయోజనములను కాపాడుతూ గీతవృత్తిని గీతకార్మికుల వృత్తిగా గుర్తిస్తూ నూతన చట్టమును తేవాలి.

2. గ్రూపులన్నింటిని రద్దుచేసి వ్యక్తిగత దుకాణములన్నింటిని గీతకార్మికుల సొసైటీలకివ్వాలి. గీత కార్మికులను కంట్రాక్టరు దోపిడి దౌర్జన్యములనుండి కాపాడాలి.

3 ట్రీలు ఎయిర్ కింద సొసైటీలకు రు. 1 లక్షను కేటాయించి వర్కింగ్ క్యాపిటల్ అప్పులుగాను సగం ఉచితముగా, సగం అప్పుగా మంజూరుచేసి పేదాళ్ళయిన పత్రీవ్యాపారస్థుల బారినుండి కాపాడాలి.

4. నూటికి 10% చెట్లు ఉచితముగా గీత లాయికి చేయుటకు మునుపటి మాదిరిగా మంజూరు చేయాలి

5. దురదృష్ట వశాత్తు చెట్లమీదనుండి పడిచో ... [illegible]

6. ... [illegible]

7. ... [illegible]

8. ... [illegible]

[illegible]

మధ్యప్రదేశ్ విభజనకు రాష్ట్ర ముఖ్యమంత్రి యత్నం?

న్యూఢిల్లీ, ఆగస్టు 20

మధ్యప్రదేశ్‌లోని కొన్నిజిల్లా (వింధ్య ప్రాంతం)లలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసే విషయమై రేవా మహారాజాతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ సింగ్ చర్చలు జరిపినట్లు వచ్చిన వార్తలు యథార్థంకాదని ఈరోజు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారు.

ప్రాంతీయ ప్రాతిపదికమీద నాయకత్వాన్ని నిర్మించిన వారికి ఇటీవల కాంగ్రెస్ శాసన సభ్యుల రాజీనామాతో దెబ్బ తగిలిందని శ్రీ గోవిందనారాయణ సింగ్ చెప్పారు.

కాంగ్రెస్ టిక్కెట్‌పై పార్లమెంటుకు ఎన్నికయిన కొందరి సభ్యుల్ని తనవైపు తిప్పుకోవటానికి ఎటువంటి ప్రయత్నాలు చేయటం లేదని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి అయినతర్వాత ప్రథమంగా ఢిల్లీ సందర్శించిన శ్రీ సింగ్ ప్రధాని ఇందిరాగాంధీని, ఆహార మంత్రి జగజీవన్ రామును, హోంమంత్రి చావన్‌ను ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకున్నారు.

యమునకు వరదలు 75 గ్రామాలు మునక

న్యూఢిల్లీ, ఆగస్టు 20

ఉధృత వర్షాల మూలంగా యమునానదికి వరదలొచ్చాయి. నిన్నరాత్రి ఢిల్లీవద్ద వరద మట్టం ప్రమాదస్థాయిని చేరుకుంది. కాని నేడు మధ్యాహ్నం నీటిమట్టం తగ్గటం ప్రారంభించింది.

33 వేల ఎకరాల భూమి యమునవరదల మూలంగా మునిగిపోయింది మొత్తం 75 గ్రామాలు యమునవరద నీటివల్ల మునిగిపోయాయి. 51 గ్రామాలలో నీరు కొంచెం తగ్గినా మిగిలి గ్రామాల స్థితిలో మార్పులేదు అయితే నదీవరదవల్ల ప్రాణనష్టం జరగలేదని ప్రతినిధి అన్నారు. (పి. టి.

ఢిల్లీలో పౌరరక్షణ విన్యాసాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20

శత్రు విమానదాడుల సందర్భంగా పౌరరక్షణ దళాలు నిర్వహించవలసిన కర్తవ్యాలను గురించి తెలియజేసేందుకు ఢిల్లీలో నేడు పలు ప్రాంతాలలో విమాన దాడుల-పౌరరక్షణ దళాల కార్యకలాపాల విన్యాసం జరిగింది.

ఉదయం ఎనిమిది గంటలకు శత్రు విమానదాడి ప్రారంభమైనట్లు హెచ్చరికలు వినవచ్చాయి.

విన్యాసాలు జరుగుతున్న ప్రాంతంలో రాకపోకలు నిలిపివేశారు.

పౌరరక్షణ దళాల కార్యకలాపాల విన్యాసాల అనంతరం ప్రమాదం తొలగిపోయినట్లు సైరన్లు కూశాయి.

రామచంద్రపురం తాలూకా యువజన సంఘ ఎన్నికలు

కాకినాడ, ఆగస్టు 16

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా యువజనసంఘ సర్వసభ్య సమావేశం నిన్న కాకినాడలో శ్రీ ముత్యాల వీర్రాజు అధ్యక్షతను జరిగింది.

శ్రీ పి.వి. రమణ సమావేశం ఉద్దేశాలను వివరించారు

జిల్లా యువజనసంఘ కార్యదర్శి శ్రీ ... [illegible]

[illegible]

రేడియో

గురువారం — ఆగస్టు 24

విజయవాడ

357.1 (840 కిలో సై)

ఉదయం 6.00 వందేమాతరం. భక్తి రంజని; ప్రాంతీయ విశేషాలు: 6.10 ... 6.40 ఆం. వా 6.45 ... 6.50 ... 6.55 ... 7.00 తె. వా: 7.15 ఎస్. రంగయ్య ... 7.30 హైదరాబాద్ వరః 7.45 సంగీత శిక్షణ: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 ... కె. ఎల్. రంగనాయకి; 9.00 ప్రసార సమాప్తి.

11.45 ... 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 ఎస్. రంగయ్య - నాదస్వరం: 1.30 ఆం వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

కడప

విశాఖపట్నం

హైదరాబాద్ - (బి)

మద్రాసు - (బి)

చేనేత కార్మిక సమస్యలపై సమైక్య సత్యాగ్రహం

రాష్ట్రంలోని చేనేత కార్మికుల సంఘాలకు తూర్పు గోదావరి జిల్లా అఖిలపక్ష కార్యాచరణ కమిటీ విజ్ఞప్తి

రాజమండ్రి, ఆగస్టు 21: తూర్పు గోదావరి జిల్లా అఖిలపక్ష చేనేత ఉద్యమ కార్యాచరణ కమిటీ సమావేశం రాజమండ్రి ... 9వ తేదీన శ్రీ కొటువు ... అధ్యక్షతను జరిగింది.

...

బహిరంగ సభ

రాజ్యసభలో శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్

[3 వ పేజీ తరువాయి]

...

విశాఖ ఎరువుల ఫ్యాక్టరీ ...

గుంటూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ కౌన్సిల్ సమావేశం

గుంటూరు, ఆగస్టు 20 ...

ఆంధ్ర యూనివర్సిటీలో రేపర్ ఫోషనం

విజయవాడ, ఆగస్టు 17

...

పోలవరం తుపాను బాధితులు ...

4 వ తరగతి ఉద్యోగుల సంఘం నిరసన ...

ఏలూరు ఏడీ ... యూనియన్ సమావేశం

ఏలూరు, ఆగస్టు 21 ...

వేమకొండ చేనేతసహకార సంఘం ఎన్నికలు

...

వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, ఆగస్టు 22

విజయవాడ రీజనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ ఇన్‌స్పెక్టర్ ... అందజేసిన 21-8-67 నాటి టోకుధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ సేరులు.)

		కొత్తవి	
ధాన్యం 75 కి. 100			
సంబాస్త	విజయవాడ	37-13	49-50
కిచిడి	కాకినాడ	37-13	49-50
క ఇ. బి. 24	విస్సాడు	37-13	49-50
అక్కుళ్ళు:	విజయవాడ	31-13	41-50
,,	తాడేపల్లిగూడెం	31-13	41-50
,,	కాకినాడ	31-13	41-50
,,	అముదాలవలస	31-13	41-50
సన్న కృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం	34-13	45-50
,,	కాకినాడ	34-13	45-50
సన్నాలు:	ఆముదాలవలస	31-13	45-50
మొలకొలుకులు	నెల్లూరు	37-13	49-50
మిల్లు బియ్యం 100 కి			
క. ఇ. బి. - 24			78-02
సంబాస్త	విజయవాడ		78-02
కిచిడి:	కాకినాడ		78-02
అక్కుళ్ళు:	విజయవాడ కొత్తవి		66-50
,,	తాడేపల్లి గూడెం		66-50
,,	కాకినాడ		66-50
,,	ఆముదాల వలస		66-50
సన్న కృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం		71-98
సంబాస్త:	విస్సాడు		78-02
సన్నాలు:	ఆముదాలవలస		78-02
మొలకొలుకులు	నెల్లూరు		78-02
వేరుశనగ			
కాయలు	విజయవాడ		113.04
,,	నంద్యాల		129.00
,,	ఆదోని		95.00
,,	విజయనగరం		122.00
పప్పు	విజయవాడ		188.75
,,	నంద్యాల		193.00
,,	ఆదోని		154.00
,,	విజయనగరం		181.80
నూనె	విజయవాడ		303.00
,,	నంద్యాల		343.00
,,	ఆదోని		310.00
,,	విజయనగరం		366.00
అపరాలు			
కందులు:	విజయవాడ		130.00
,,	గుంటూరు		140.00
,,	ఆముదాలవలస		178.00
మినుములు:	విజయవాడ		180.00
,,	గుంటూరు		180.00
,,	ఆముదాలవలస		170.00
,,	విశాఖపట్నం		145.00
పెసలు	విజయవాడ		115.00
,,	గుంటూరు		145.00
,,	ఆముదాలవలస		130.00
శనగలు:	విజయవాడ		170.00
,,	గుంటూరు		165.00
,,	ఆముదాలవలస		158.00
		పాతం	ఇండ్లు
ఆదోని	(పత్తి)	152.00	182.00
,,	(దూది)	365.00	405.00
పామూరు	(పత్తి)	216.00	160.00
చింతపండు			
విస్సాడు	1 వ రకం		300.00
	2 వ రకం		
జొన్నలు			
అనంతపురం	తెల్లవి		58.50
అనంతపూరు	పచ్చవి		51.50
బెల్లం			
హిందూపురంలో	1 వ రకం		180.00
,,	2 వ రకం		165.00
,,	3 వ రకం		155.00
విస్సాడులో	1 వ రకం		180.00
,,	2 వ రకం		168.00
,,	3 వ రకం		155.00
అనకాపల్లిలో	1 వ రకం		197.50
,,	2 వ రకం		182.50
,,	3 వ రకం		175.00
తాడేపల్లిగూడెం	1 వ రకం		210.00
	2 వ రకం		180.00
జీడిపప్పు			
వేటపాలెం	అమెరికన్ రకం		954.54
,,	ఇండియన్		790.90
,,	బద్దలు		745.45
,,	ముక్కలు		568.68
మిర్చి			
న. 2. ఒకటవ రకం గుంటూరు			265.00
న. రెండవరకం ,,			230.00
న. 2వ రకం 2. వర్గ			300.00
హిందూపురం	1 వ రకం		325.0
	2 వ రకం		330.00
నెయ్యి			
		పల్నాడు	దేశవాళి
గుంటూరు		270.00	1080.00
ఒంగోలు		910.00	
కొబ్బరికాయలు			
(వెయ్యింటికి ధరలు)		కొత్తవి	పాతవి
విజయవాడ:		390.00	30.00
రాజమండ్రి		380.00	375.00
పాలకొల్లు:		380.00	380.00
పసుపు			
దుగ్గిరాలలో	కొమ్ములు		198.00
,,	కాయాలు		224.00
,,	దుంపలు		208.00
కడపలో	కొమ్ములు		210.00
,,	దుంపలు		215.00
జనపనార			
విజయనగరం:	మొదటిరకం		38.45
	రెండవరకం		41.03
	మూడవరకం		35.74
ఆముదాలవలసలో			
	మొదటిరకం		18.33
	రెండవరకం		37.33
	మూడవరకం		30.00

5 లక్షల మంది పి అండ్ టి ఉద్యోగుల సమ్మె సన్నాహం

జాతీయ సమాఖ్య పిలుపు: 28 వ తేదీన తిరిగి కార్యాచరణ కమిటీ ప్రతినిధులతో కేంద్ర మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

సెప్టెంబరు 11 న సమ్మెలో పాల్గొనవలసిందిగా 5 లక్షల మంది తంతితపాలా ఉద్యోగులకు జాతీయ సమాఖ్య కార్యవర్గ కమిటీ పిలుపిచ్చింది.

కరువుభత్యం సమస్యపై గజేంద్ర గడ్కర్ కమీషన్ చేసిన సిఫార్సులను నిరాకరిస్తూ కార్యవర్గం ప్రకటన చేసింది. ఆర్థిక సంఘం ... ప్రభుత్వ ప్రతిపాదనలను కార్యవర్గం నిరసించింది. కరువుభత్యం ... ప్రతిపాదనలను కార్యవర్గం తన ప్రకటనలో వ్యతిరేకించింది.

కార్యాచరణ సమితి ప్రతినిధులతో కేంద్ర మంత్రుల సమావేశం

కరువుభత్యం సమస్యపై కేంద్రమంత్రులు శ్రీ మురార్జీ దెశాయ్, ... ఈ నెల 28 వ తేదీన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి సభ్యులతో చర్చలు జరుపనున్నారు.

జీవన వ్యయసూచీ పెరుగుదలకు అనుగుణంగా కరువుభత్యం చెల్లించాలని, కరువుభత్యాన్ని వెన్వెంటనే ... ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వోద్యోగులు సెప్టెంబరు 11 న దేశవ్యాపిత నిరవధిక సమ్మెను తలపెట్టిన విషయం 'విశాలాంధ్ర' పత్రికా పాఠకులకు విదితమే.

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జె. ఎల్. హాథీ నేడిక్కడ ఉద్యోగుల నాయకులు శ్రీ ఎన్. మధుసూదన్, శ్రీ పి. జ్ఞానయ్య, శ్రీ జె. పి. చౌబే, శ్రీ కె. జి. శ్రీవాస్తవ, శ్రీ జి. ఎన్. మెల్కొటేలతో చర్చలు జరిపారు.

కరువుభత్యం సమస్యపై ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితితో మాత్రమే ప్రభుత్వం చర్చలు జరపాలని ఉద్యోగుల ప్రతినిధులు కార్మిక మంత్రికి చెప్పినట్లు తెలుస్తున్నది.

గుంటూరులో అధిక ధరల నిరసన హర్తాళ్

గుంటూరు, ఆగస్టు 21

అధిక ధరలకు ప్రతికూలంగా, ... ఆగస్టు 23 న హర్తాళ్ జరిపేందుకు వివిధ రాజకీయ పార్టీలు సంయుక్తంగా ... సన్నాహాలు చేస్తున్నాయి.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ, ఇతర రాజకీయ పార్టీల కార్యకర్తలు ... పట్టణంలో తిరిగి ప్రచారం చేస్తున్నారు.

బంజరు పంపకంలో ఉప్పలపాడు హరిజనులకు అన్యాయం

రెవెన్యూ మంత్రివద్దకు రాయబారం

హైదరాబాద్, ఆగస్టు 21

... ఉప్పలపాడు గ్రామంలో హరిజనులకు బంజర్లను పునఃపంపిణీ చేయడంలో జరిగిన తీవ్రమైన అన్యాయాన్ని రెవెన్యూ మంత్రి శ్రీ పి. వి. రాజు దృష్టికి తెస్తూ పార్లమెంటు సభ్యులు ..., ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శాసన మండలి సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ సహాయ కార్యదర్శి శ్రీ కే. సుబ్బన్న నేడొక వినతి పత్రం సమర్పించారు.

పై సమస్యపై పరిశీలన జరుపుతానని మంత్రి రాయబారి వర్గానికి హామీ ఇచ్చారు. ... వెంటనే వారిచే దరఖాస్తులు పెట్టించవలసిందిగా తెలియజేశారు.

క్రీడారంగంలో అమెరికన్ సామ్రాజ్యవాద పెత్తనం

కేసియస్ క్లే ప్రపంచ హెవీవెయిట్ ఛాంపియన్ బిరుదు రద్దుచేసినందుకు పలువురు క్రీడాకారుల విమర్శ

రోమ్ (నేపా), ఆగస్టు 22

హెవీవెయిట్ ఛాంపియన్ కేసియస్ క్లే ప్రపంచ ఛాంపియన్ షిప్ బిరుదు రద్దు చేయడానికి ముందు తనతో సంప్రదించలేదని, ప్రపంచ బాక్సింగ్ అసోసియేషన్ ... అమెరికా పెత్తనం ... ప్రతినిధులు విచారం తెలియజేశారు.

"దేని గురించి నేను ఏమనుకుంటున్నదీ ప్రపంచ బాక్సింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులైన నన్ను ఎవరూ అడగనే లేదు" అని సెనెగల్ బాక్సింగ్ కమిషన్ కార్యదర్శి ... పత్రికా విలేకరులతో చెప్పారు.

"కాసియస్ క్లే అమెరికాలోనే ఛాంపియన్ కాదు, ఆయన ప్రపంచ ఛాంపియన్. ఆయన యింకా కోర్టులో పోరాడుతున్నారు. ప్రపంచ ఛాంపియన్‌గా ... కాసియస్ క్లేకి హక్కు లేదని రేపు న్యాయమూర్తి ... ఏం జరుగుతుంది" అని ఆయన ప్రశ్నించారు.

గత ఏప్రిల్‌లో అమెరికా సైన్యంలో చేరడానికి నిరాకరించినందుకు వెంటనే కేసియస్ క్లే ప్రపంచ ఛాంపియన్ బిరుదును రద్దు చేయాలని ... ప్రపంచ బాక్సింగ్ అసోసియేషన్ ... డాక్టర్ ఎలియాస్ కార్టోనా చెప్పారు.

అమెరికాను క్షేమపర్చించినందుకు, ఆయనతో తెగతెంపులు చేసుకోవలసిందిగా బాక్సింగ్ బృందంపై ఒత్తిడి తీసుకురాబడిందని ప్రపంచ బాక్సింగ్ అసోసియేషన్ అంతర్జాతీయ కమిషనర్ ... తెలియజేశారు.

భారతీయ స్వాతంత్ర్య 20 వ వార్షికోత్సవం సందర్భంగా ... ఏర్పాటు చేసిన భారతీయ సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతంగా జరిగాయి. నగరాలను సుందరంగా అలంకరించారు. ఉత్సవాలను గురించి ... పత్రికలు ప్రముఖంగా రాశాయి.

బీహార్‌లో గొట్టపు బావుల త్రవ్వకానికి డచ్ ఇంజనీర్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

బీహార్‌లో గొట్టపు బావుల త్రవ్వకానికి ... డచ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను భారత ప్రభుత్వం ఆమోదించింది.

భారతదేశానికి ఎదురయిన నీటి కొరతను తీర్చటానికి ... గొట్టపు బావుల త్రవ్వకం ... ఇంజనీర్లను పంపుతామని డచ్ ప్రభుత్వం గత మే నెలలో సూచన చేసింది.

... ప్రాథమిక పరిశీలనలు జరుపుతారు. ప్రాథమిక పరిశీలన అనంతరం ఎంతమంది ఇంజనీర్లు అవసరమయ్యేది నిర్ణయిస్తారు.

పశ్చిమ బెంగాల్‌కు ఒరిస్సా బియ్యం

భువనేశ్వర్, ఆగస్టు 21

పశ్చిమ బెంగాల్‌కు ఈమాసంలో 7 వేల టన్నుల బియ్యాన్ని పంపటానికి ఒరిస్సా ప్రభుత్వం నిశ్చయించింది. ... కేంద్రం ... నరవరా చేస్తుంది.

ఈ విషయం అధికార యుత సమాచారం ప్రకారం తెలుస్తోంది.

పార్లమెంటరీ కాంగ్రెస్ రాజీ సూచనను తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 21

ఉద్యోగుల డి. ఎ. సమస్యపై కాంగ్రెస్ పార్లమెంటరీ ... చేసిన రాజీ సూచనను అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఈ రోజు ఖండించింది. ... పార్లమెంటరీ కాంగ్రెస్ ... ఎ. ఐ. టి. యు. సి. కార్యదర్శివర్గం ప్రకటించింది.

కార్మిక వ్యతిరేక, అభివృద్ధి నిరోధక ప్రతిపాదనలు చేసిన వారిలో ఐ. ఎన్. టి. యు. సి. నాయకులైన కందూభాయి దేశాయి, కాశీనాథ్ పాండే, యస్. కె. బట్, ... అలీ, కాంతిలాల్ షా ... ఆశ్చర్యకరమని అన్నది.

ఈ నాయకుల ... ఎ. ఐ. టి. యు. సి. ఖండించింది.

మద్రాసు శాసనమండలికి డి. యం. కె. అభ్యర్థి ఎన్నిక

మద్రాసు, ఆగస్టు 22

మద్రాసు శాసనమండలికి ... నియోజకవర్గం నుంచి మద్రాసు శాసన మండలికి డి. యం. కె. అభ్యర్థి శ్రీ కె. ... ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

గత సార్వత్రిక ఎన్నికలలో ... అభ్యర్థి శ్రీ కే. ... రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక జరిగింది. ...

కేంద్ర ఆహార మంత్రి సోత్తర్పై ... బెంగాలుకు ఆహార ధాన్యాల సప్లయి గురించి

న్యూఢిల్లీ, ఆగస్టు 21

ఆహార ధాన్యాల సరఫరా విషయంలో ... కేంద్ర ప్రభుత్వం ... బెంగాల్‌కు ... లక్షల టన్నుల ... అన్నారు.

'వర్షా' ... బెంగాల్ ... అన్నారు.

ఒరిస్సా - బెంగాల్‌ల మధ్య స్వేచ్ఛా వ్యాపారానికి కేంద్రం సూచన

బెంగాల్‌లో క్లిష్ట ఆహార పరిస్థితిదృష్ట్యా సెప్టెంబరు ఆఖరు వరకు ఒరిస్సా, బెంగాల్ రాష్ట్రాల మధ్య స్వేచ్ఛావ్యాపారానికి అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం ఒరిస్సాకు సూచించింది.

ఒరిస్సా రాష్ట్ర సివిల్ సప్లయిస్ సలహా సమితి సమావేశంలో రేపు ఈ విషయంపై చర్చ జరుగుతుంది.

త్వరలోనే ఆహార ధాన్యాల సరఫరా ఒప్పందం

అమెరికా అధికార్ల ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 21

భారతదేశానికి అవసరమయిన ఆహార ధాన్యాల సప్లయికి వీలుగా అతి త్వరలోనే ఒక నూతన ఒప్పందంపై సంతకాలు ... వాషింగ్టన్ అధికార్లు ఈరోజు చెప్పారు.

ఈ విషయానికి అమెరికా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత యిస్తున్నదని అన్నారు.

ఈ ఏడాది ఆఖరి మూడు మాసాలకు కావలసిన 15 లక్షల టన్నుల ఆహారధాన్యాల విషయంలో జాన్సన్ ప్రభుత్వం ... భారత ఆహారమంత్రి జగ్జీవన్‌రామ్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అమెరికా అధికార్లు ఈ ప్రకటన చేశారు.

... అమెరికా ...

కోయంబత్తూరు జిల్లాలో 55 వేల మంది జౌళి కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభం

కోయంబత్తూరు, ఆగస్టు 22

కోయంబత్తూరు జిల్లాలోని 86 జౌళిమిల్లులలో గల సుమారు 55 వేలమంది కార్మికులు నేటి ఉదయంనుండి నిరవధిక దైతా యింపు సమ్మె ప్రారంభించారు.

మూసివేయబడిన జౌళి మిల్లులను తిరిగి ప్రారంభించేందుకు ... ప్రభుత్వం విఫలమైన ... సమ్మె ప్రారంభమైనట్లు సమ్మె నాయకులు తెలిపారు.

మూతపడిన జౌళి మిల్లులను తిరిగి ప్రారంభించే బాధ్యతను స్వీకరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని, ... కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

అన్ని మిల్లుల్లోనూ సమ్మె ప్రశాంతంగా సాగుతున్నట్లు పోలీసు అధికారులు చెప్పారు.

ఎ. ఐ. టి. యు. సి. హెచ్. ఎమ్. ఎస్., ఐ. ఎన్. టి. యు. సి. కార్మిక సంఘాలు నిరవధిక సమ్మెకు సంయుక్తంగా పిలుపునిచ్చాయి.

సమ్మెలో డి. యమ్. కె. యూనియను చేరబోదని ప్రకటన వెలువడినప్పటికీ, ఆ యూనియన్‌కు చెందిన కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

హిందూమహాసముద్రంపై అమెరికా పెత్తనం

బ్రిటన్, అమెరికాల రహస్య ఒప్పందం

న్యూయార్క్, ఆగస్టు 22

బ్రిటన్, అమెరికాలు కలిసి హిందూ మహాసముద్రం, దానిపై ఆసియా రక్షణ ఒప్పందం దాన్ని ... అమెరికన్ పత్రిక 'యు ఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్టు' నిన్న వెల్లడించింది.

... అమెరికా ...

ఈ రక్షణ ఒప్పందం 50 సంవత్సరాలు అమలులో వుంటుందని, ఈ ఒప్పందంపై గత డిసెంబరు 30 న బ్రిటన్, అమెరికాలు సంతకం చేశాయని, ఈ విషయాన్ని ఇంత వరకు గోప్యంగా వుంచారని, ఈ రక్షణ ఒప్పందం ప్రకారం కొంత భాగాన్ని ఆస్ట్రేలియా నెత్తిన రుద్దాలని అమెరికా చూస్తున్నదని ఆ పత్రిక వివరించింది.

వియత్నాం యుద్ధంలో అమెరికా లక్ష్యాలు పరిమితమని జాన్సన్ ఉవాచ

వాషింగ్టన్, ఆగస్టు 21

వియత్నాం యుద్ధంలో తమకు పరిమిత లక్ష్యాలు మాత్రమే కలవని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు పునరుద్ఘాటించారు.

వియత్నాం యుద్ధ లక్ష్యాలు పరిమితమనీ, ప్రమాదాలు ఎక్కువనీ చెప్పుతున్నారు. ఆ లక్ష్యాలను సాధించటంలో ... పరిమితం చేయడానికి దృఢ ... అవసరమని చెప్పుతున్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పంద ముసాయిదా

జెనీవా సమావేశంలో ప్రవేశపెట్టడంలేదని సోవియట్ ప్రకటన

జెనీవా, ఆగస్టు 21

17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశం ముందు త్వరలోనే ప్రవేశపెట్ట వలసివున్న సోవియట్-అమెరికా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పంద ముసాయిదాను రేపు ఆ సమావేశంలో ప్రవేశపెట్టటం లేదని నిన్న రాత్రి సోవియట్ యూనియన్ తెలియజేసింది.

పై ముసాయిదాను ప్రవేశపెట్టడానికి సిద్ధంగా వున్నట్లు అమెరికా అధికారులు, కాని ఆ ముసాయిదాను ప్రవేశపెట్టరాదని సోవియట్ అధికార ప్రతినిధి తెలియజేశారు.

ఆంధ్ర ఐ. యన్. టి. యు. సి. లోని ముఠాల మధ్య ఐక్యత

శ్రీ రామానుజం సలహా

హైదరాబాదు, ఆగస్టు 22

ఆంధ్రప్రదేశ్‌లోని ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు ఐకమత్యంతో మెలగాలని, పాటు పడుతున్న సంఘాల సన్నాహాలు ఏకీకృతం చేసి, ... అఖిలభారత ఐ. యన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామానుజం సలహా యిచ్చినట్లు తెలుస్తోంది.

రాష్ట్రంలో ఐక్యంగా పని చెయ్యడానికి ... శ్రీ వెంకటస్వామి ... సంజీవరెడ్డి ... ఒప్పందంపై ... చేశారు.

పై ఒప్పందానికి అనుగుణంగా ... ఎన్నికలు జరుపుతారు.

వెల్లింపల్లిలో మంచి నీటి బియ్యం

అవినాష్ ముకర్జీ ... కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 22

... ఒక ... బియ్యం ... విజ్ఞప్తి చేశారు.

... రైతులు ... అంటున్నారు.

'ఆసియా దేశాలు ఏకమైతే చైనా విధానాలు మారతాయి'

జపాన్ పత్రికకు సుహార్తో ఇంటర్వ్యూ

టోక్యో, ఆగస్టు 22

ఆసియాలోని ప్రజాస్వామిక దేశాలు ఆస్ట్రేలియా, థాయ్, జపాన్ తమ బంధం ... చేసుకుంటే, చైనా తన ప్రస్తుత విధానాలను మార్చుకుంటుందని జపాన్ జాతీయ దిన పత్రిక 'అసాహి' కు ... తెలియజేసినట్లు ఆ పత్రిక నేడు ప్రకటించింది.

ఆసియా దేశాలు తమ సమిష్టి ప్రయోజనాల దృష్ట్యా ఏకం అయితే, ఆసియాపైన, తద్వారా ప్రపంచంపైన అధికారం వహించాలనే చైనా అభిలాష నెరవేరదని నిన్న రాత్రి యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పినట్లు ప్రకటించింది.

ఆంధ్రలో ఎగుమతుల ప్రోత్సాహక సంస్థ

వచ్చే నెల మొదటివారంలో కేంద్ర వాణిజ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 22

కొత్తగా ఏర్పాటు చేయబడుతున్న ఆంధ్రప్రదేశ్ ఎగుమతుల ప్రోత్సాహక సంస్థను కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్ సింగ్ వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభోత్సవం చేయగలరని నేడిక్కడ ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

ఈ సంస్థద్వారా సాంప్రదాయంగా ఎగుమతౌతున్న పొగాకు, చేనేత వస్త్రాలే గాక, మిరపకాయలు, సుగంధద్రవ్యాలు, జీడిపప్పు, ... వంటి ... ఎగుమతి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతాయని ఆయన చెప్పారు.

ఈ బోర్డుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వుంటారు. బోర్డులో 14 మంది అధికారులు, 21 మంది అనధికారులు సభ్యులుగా వుంటారు.

... ఎగుమతులు ... అభివృద్ధి చేయాలని వాణిజ్యమంత్రిత్వశాఖ అనుకొంటున్నదని, ... ఆయన చెప్పారు.

ఈ ఎగుమతుల ప్రోత్సాహక సంస్థ ... 15 కోట్లను ఏర్పరచి ... చేస్తారని చెప్పారు.

రాఘవాయ్య ఎన్నికపై పిటిషను త్రోసివేత

హైదరాబాద్, ఆగస్టు 21

... పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ... రాఘవాయ్య ఎన్నిక చెల్లదని ... ఆంధ్రప్రదేశ్ హైకోర్టు త్రోసివేసింది.

చైనా దళాలకు కీర్యాలో నిరసన

... ఆగస్టు 21

...

డెన్మార్క్ పత్రికలో మావో వ్యంగ్యచిత్రం

... ఆగస్టు 21

...

ప్రాంతీయ ఆర్థిక అసమానతల్ని నివారించాలని ప్రణాళికలు

ఆర్థిక వ్యవహారాల పరిశీలనామండలి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 22

మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలవల్ల తలసరి ఆదాయం విషయంలో వివిధ రాష్ట్రాల మధ్యవున్న తేడా పూడలేదని, ప్రణాళికా పథకాలకు పూర్వపు స్థితే రెండు ప్రణాళికల అనంతరం కూడా వుందని జాతీయ ఆర్థిక వ్యవహారాల పరిశోధనా మండలి తెలిపింది.

ప్రభుత్వ ఆదాయం గురించి, జాతీయాదాయం గురించి ఈ మండలి పరిశీలన జరిపింది.

మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల కాలంలో జాతీయాదాయం 33.3 శాతం పెరిగిందని, 1950-51 లో 245 రూపాయలున్న తలసరి ఆదాయం 1955-56 నాటికి రు. 308, 1960-61 నాటికి 335 రూపాయలకు పెరిగిందని తెలిపింది.

మొదటి రెండు ప్రణాళికల్లో జాతీయాదాయం 44 శాతం పెరిగిందని ప్రభుత్వ అంచనా.

తలసరి ఆదాయం అభివృద్ధి మొదటి ప్రణాళికా కాలంలో ఏటానికి 1 శాతం కంటే ... రెండవ ప్రణాళికా కాలంలో 1.8 శాతం మేరకు తలసరి ఆదాయం అభివృద్ధి రేటు పెరిగింది.

రెండవ ప్రణాళికల కాలంలో ... తలసరి ఆదాయం అభివృద్ధి 1.3 శాతం వుంది.

మొదటి పంచవర్ష ప్రణాళిక ... ఉత్పత్తుల విలువ రు. 1580 కోట్లు వుండే ... ఉత్పత్తుల విలువ రు 624 కోట్లు వుంది. అంటే మూడు రాష్ట్రాల ఉత్పత్తుల విలువ ... ఉత్పత్తిలో 31 శాతం ఉన్నది.

... ఉత్పత్తుల విలువ రు 192 కోట్లు మించలేదు. అంటే 12 శాతం అన్నమాట.

రెండవ ప్రణాళికా కాలంలో జాతీయ ఉత్పత్తుల విలువ రు. 2546 కోట్లు. ఇందులో ... ఉత్పత్తుల ... వున్నాయి.

... 14.4 శాతం, బెంగాల్ 10 శాతం, మద్రాసు 9.1 శాతం.

అంటే నాలుగు రాష్ట్రాల ఉత్పత్తుల విలువ రు. 1302 కోట్లు. మొత్తం ఉత్పత్తిలో 52 శాతం ఈ నాలుగు రాష్ట్రాలది.

అదే సంవత్సరంలో అస్సాం, కేరళ, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్‌ల ఉత్పత్తుల మొత్తం విలువ రు. 323 కోట్లు మించలేదు. అంటే 13.1 శాతం.

మద్రాసుకు అధిక ప్రయోజనం

ప్రణాళికా పథకాల ఫలితంగా హెచ్చు ప్రయోజనం పొందిన రాష్ట్రాల్లో మద్రాసుది ప్రథమస్థానం.

మద్రాసులో తలసరి ఆదాయం 10 ఏండ్ల ప్రణాళికా కాలంలో 40 శాతం పెరిగింది. ... 23.4 శాతం, ... 24.4 శాతం, ... 22.0 శాతం అభివృద్ధి అయ్యింది. సగటున జాతీయ తలసరి ఆదాయం కంటే ఎక్కువ అభివృద్ధిని సాధించిన రాష్ట్రాలు ... ఆంధ్రప్రదేశ్ అధికంగా ... 1 శాతం ఎక్కువ. ... 13.4 శాతం, ఉత్తర ప్రదేశ్‌లో ... తెలియజేసింది.

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం

సెప్టెంబరు 1, 2 తేదీలలో

హైదరాబాద్, ఆగస్టు 22

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ అత్యవసర సమావేశం సెప్టెంబరు 1, 2 తేదీలలో జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది. ఈ సమావేశానికి రాష్ట్రపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ యెల్లమందారెడ్డి, శ్రీ గిరిప్రసాద్, హాజరవుతారు. ... కమ్యూనిస్టు సమితి, ప్రదేశ్ ... కార్యక్రమాన్ని దృష్టియందుంచుకొని ఈ అత్యవసర సమావేశం పిలువబడుతోంది.

అధికధరలకు వ్యతిరేకంగాను, ఆహార సమస్యపైన తాలూకా కేంద్రాల్లో ప్రదర్శనలు; విశాలాంధ్ర, పార్టీ సాహిత్య వ్యాప్తం, పార్టీ సభ్యత్వం, శాసనసభకు 'కూలిదినం', మునిసిపల్ ఎన్నికలు ఇతర సమస్యలు చర్చనీయాంశములు.

సభలు–సమావేశాలు

ఆగస్టు 28 మధ్యాహ్నం 2 గంటలనుండి కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం విజయవాడలో జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుందని జిల్లా సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు ప్రకటిస్తున్నారు.

* * *

ఆగస్టు 29 మధ్యాహ్నం 2 గంటల నుండి కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ విస్తృతసమావేశం విజయవాడలో జరుగుతుందని జిల్లా సంఘ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

* * *

ఆగస్టు 29 మధ్యాహ్నం రెండు గంటల నుండి కృష్ణాజిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశం విజయవాడలో జరుగుతుంది.

నగరంలో నేటిసినిమాలు

దుర్గాకళామందిరం	...
అలంకార్	...
రాజకుమారి	...
శ్రీ వెంకటేశ్వర	...
శేష్ మహల్	...
శ్రీనివాస	...
విజయా	...
ఈశ్వర్‌మహల్	...
వినోదా	...
మారుతి	...
రామా	...
మైనెస్టిక్	...
నవరంగ్	...
లీలా	...
లక్ష్మి	...
దుర్గామహల్ (పటమట)	...

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

... ప్రజాతంత్ర శక్తుల ఐక్యతపైనే ఆధారపడి వుందని ఆయన వివరించారు.

... ఈ పరిస్థితిలో కమ్యూనిస్టు కార్యకర్తల ... అవసరం ఎంతైనా అవసరం ... ఆయన అన్నారు. వారి అగ్రశ్రేణి కార్యకర్తలు అనేకమంది ... ఆయన తన సంతృప్తిని వెల్లడించారు.

ఈ పాఠశాలకు డాక్టర్ ... ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్నారు. శ్రీయుతులు ... రాజశేఖరరెడ్డి, ... ఎల్లమందారెడ్డి, ... మొదలగు వారు ఉపాధ్యాయులు.

బొగ్గుగని కార్మిక వేజ్ బోర్డు సిఫారసుల అమలు సమస్య

న్యూఢిల్లీ, ఆగస్టు 22

బొగ్గుగని కార్మికుల వేతనాల ఉపసంఘం చేసిన సిఫార్సులను అమలు జరిపే విషయమై నేడిక్కడ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జె. ఎల్. హాథీ, అటు బొగ్గుగని యజమానుల ప్రతినిధులతోనూ, ఇటు గని కార్మికుల ప్రతినిధులతోనూ విడి విడిగా చర్చలు జరిపారు.

చర్చలు రోజంతా సాగినప్పటికీ, సమావేశాలలో నిర్ణయాలకు రాలేకపోయినట్లు తెలియవచ్చింది.

గని కార్మిక వేతనాల ఉపసంఘ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. ఆ సిఫార్సులను ఆగస్టు మాసంనుండి అమలు జరుప వలసి వున్నది.

సెప్టెంబరు 1 నుండి బొగ్గుకు హెచ్చింపు ధరలను చెల్లించేందుకు రైల్వేశాఖ అంగీకరిస్తే తప్ప, ఈ సిఫార్సులను అమలు జరప లేమని బొగ్గుగనుల యజమానుల ప్రతినిధులు వాదించినట్లు తెలుస్తున్నది.

కామన్ స్కూళ్ళ ఏర్పాటుకు కేంద్ర విద్యా సలహా సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

సాంఘిక హోదాలతో నిమిత్తంలేకుండా సంపన్నుల బిడ్డలకూ, పేదవారి బిడ్డలకూ సమాన విద్యావకాశాలను కల్గిస్తూ 'కామన్ స్కూల్స్'ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను రాష్ట్ర విద్యామంత్రులతోనూ, విద్యావేత్తలతోనూ, విద్యారంగంపై ఏర్పాటు చేయబడిన కేంద్ర సలహా సంఘం సూత్రంగా ఆమోదించింది.

సంపన్నుల, పేదవారి బిడ్డలకు సమాన ...

ఆంధ్రప్రదేశ్ - ఆనకట్టల
ధవళేశ్వరం సర్కిలు డివిజను
ధవళేశ్వరం

వేలం నోటీసు

ధవళేశ్వరం సర్కిలు డివిజనులో 1967-68 సంవత్సరమునకు (C.W.C) ... 1967-68, 1167-63 ... 1166-67 వ సంవత్సరములో వేలము కాక మిగిలిపోయిన ... 25-8-67 వ తేదీన మధ్యాహ్నం గం॥ 2-00 లకు ధవళేశ్వరం సర్కిలు డివిజను ఆఫీసు వారి ఆఫీసులో (ధవళేశ్వరంలో) బహిరంగముగా వేలము వేయబడును.

(సం.) యస్ చంద్రపాల్

ఆంధ్రప్రదేశ్
పబ్లిక్ సర్వీసు కమిషన్

అడ్వర్టైజ్మెంటు నెం. (2) 1967-68

స్పెషల్ క్వాలిఫైయింగ్ టెస్టు 1967 (స్టాండర్డు) యస్. యస్. యల్. సి.

1.7.68 ...

(సం) జి. సత్యనారాయణ సెక్రటరీ

నెహ్రూ ట్రోఫీ హాకీలో ఆంధ్రా పోలీస్ విజయం

హైదరాబాద్, ఆగస్టు 21

ఆంధ్రా పోలీసు జట్టు నెహ్రూ స్మారక ఫుట్‌బాల్ ట్రోఫీని సాధించగలిగారు. ... మహల్ పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన పోటీలో ఇ. ఎమ్. ఇ. సెంటరుతో ఆడిన ఆటలో ఒకేఒక గోల్ లభించటం మూలంగా ...

రెండవ రోజు ఆట సమయానికి ఉన్నది.

రెండవ ఇన్నింగ్సులో ... తో భారత్ ప్రయత్నించింది.

స్కోర్ వివరం: తూర్పు ఆఫ్రికా మొదటి ఇన్నింగ్సు 303 భారత్ మొదటి ఇన్నింగ్సు 336 (9 వికెట్లకు) డిక్లేర్.

జూనియర్ క్రికెట్ మొదటి ఇన్నింగ్సులో హైదరాబాద్ విజయం

గజ శీతగతల కాలిఫోర్నియావనిత

కాబూల్ కు భారతీయ రెస్లింగ్ జట్టు

క్రికెట్: ఆంధ్రపై కేరళ విజయం

తూర్పు ఆఫ్రికాపై భారత్ విజయం 8 వికెట్ల తేడాతో

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి సాహిత్య గోష్ఠి

విజయవాడ క్రేన్ వర్కర్ల సంఘం ఏర్పాటు

ఢిల్లీ - బొంబాయి టెలిఫోను లైన్ల పునరుద్ధరణ

లీప్జిగ్ ప్రదర్శనలో పాల్గొనటానికి 50 దేశాల సమ్మతి

సెప్టెంబరు 5 న రాష్ట్రపతి చే సాగర్ సందర్శన

ఈ నెల 18వ తేదీన శ్రీ హుస్సేన్ తమ జన్మస్థలమయిన హైదరాబాద్ వస్తారు. రేపు మహారాష్ట్ర పర్యటనకు వెళ్తారు. ఆగస్టు 24 వ తేదీ ఆయన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. ప్రాంతీయ పరిశోధనాలయాలను, సాలార్‌జంగ్ మ్యూజియమును కూడా శ్రీ హుస్సేను హైదరాబాద్‌లో వుండగా సందర్శిస్తారు.

సిగరెట్ల వల్ల ఊపిరితిత్తి కాన్సరు

అమెరికా శాస్త్రవేత్తల ధ్రువీకరణ

వాషింగ్టన్, ఆగస్టు 20

సిగరెట్లు ఊపిరితిత్తుల కాన్సరు, గుండెజబ్బు, రొమ్ముజబ్బులు వస్తాయని 1964 లో అమెరికా ప్రభుత్వం ప్రకటించిన రిపోర్టును యిటీవల జరిగిన పరిశోధనలు మరింతగా ధృవపరుస్తున్నట్లు అమెరికా ఆరోగ్య శాఖ నేడు ప్రకటించింది.

తెనాలి, మంగళగిరి, పొన్నూరు సమితులలో టీచర్ల తొలగింపు తాత్కాలిక నిలుపుదల

ప్రదేశ్ టీచర్స్ యూనియన్ కృషిఫలితం

విజయవాడ, ఆగస్టు 22

పరిషత్తుల, సమితుల్లో టీచర్ల రిట్రెంచ్‌మెంటును తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నామని 10% కోత వేయటంతో రిట్రెంచ్ అయ్యే టీచర్లను కాంటిన్ జెన్సీ. సిబ్బందిని వారు రిట్రెంచి అయ్యే తేదీ నుండే సర్వీసులోనికి తీసుకొని వారికి సర్వీసు ...

విజయవాడ బీసెంటురోడ్డులో ట్రాఫిక్ నిబంధనల సడలింపు

హోటల్ మజ్దూరుల సంఘ కార్యవర్గ సమావేశం రాజమండ్రిలో

ప్రధాని జరిపించిన రాజకీయ వివాహం

ఆహారసమస్యపై ప్రజాకార్యాచరణ

రాజోలు తాలూకా కమ్యూనిస్టు కమిటీ నిర్ణయం

రాజోలు, ఆగస్టు 20

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకాలో ఆహార సమస్యపై తక్షణ కార్యక్రమాన్ని నిర్ణయించి, ప్రజా కార్యాచరణకు పూనుకోవాలని ఇటీవల ఇక్కడ జరిగిన తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం నిశ్చయించింది.

రాజోలు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఈ నెల 10 వ తేదీన రాజోలులో పార్టీ కార్యాలయంలో శ్రీ బొనుము వెంకట బ్రహ్మానందం అధ్యక్షతన సమావేశమైనది.

తొలుత కాన్సరు కంఠవాల బసవరాజు (అగ్రహ్మపేట) నల్లి మునయ్య (నల్లిపోలిపల్లి) మరణానికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ తీర్మానించటం జరిగింది.

అభ్యుత్పత్తి భారత్ విముఖత

ముఖాలో స్పష్టీకరణ

లాగోస్, ఆగస్టు 21

ఆగ్నేసియా అభివృద్ధికి సహకారం

కేజీ ఆస్పత్రి సూపరింటెండెంటుకు మాతృవియోగం

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా వినతి పత్రం

ఈజిప్టు విదేశాంగ మంత్రితో భారత రాయబారి చర్చలు

కైరో, ఆగస్టు 21

భారత్ రక్షణ శక్తిని కించపరిచే పత్రాలపై రక్షణమంత్రి నిరసన

జాతీయాభిమానం లేకుండా పోయిందని కామరాజ్ విచారం



తెలుగులో ఉత్తమ నవలలు

బాల్యం, యౌవనం, కౌమార్యం	— టాల్‌స్టాయ్	542	6-00
అన్నాకెరినినా	,,	424	5-00
నేరము - శిక్ష	— డాస్టోవస్కీ	550	6-00
పేదల బ్రతుకులు	,,		3-00
మృతజీవులు	— గొగోల్	186	6-00
అపరిచిత	— గలీనాని కొలయేవా	168	2-25
బాధలు పడిన మానవులు	— డాస్టోవస్కీ	728	8-00
... జీవులు	— కొప్తాయేవా	800	9-00
...	— బి. పోలెవాయ్		1-75
...	— షోలకోవ్	500	6-00
జీవన సమరం	— బి. పోలెవాయ్		4-50
...	— యస్. తౌరా	258	0-80
...	— ఇ. కజకేవిచ్	272	1-80
... గోత్రాలు	— పెట్రోవ్		3-50
... రేఖలు	— యూరికొవిచ్	216	2-25
... కథలు	— ...	180	2-00
... పతనం	— ఇ. ఎహ్రెన్‌బర్గ్	849	10-00

పోస్టేజి అదనం: ప్రచురణ:

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైదరాబాద్

ADMARK

విశాలాంధ్ర ... విజయవాడ-4.